క్లుప్తంగా

ప్రశాంతంగా ఇంగ్లిష్ పరీక్ష

పర్చూరు: పదో తరగతి ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. శనివారం జరిగిన ఈ పరీక్షకు మండలంలోని నాలుగు కేంద్రాలకు 680 మంది విద్యార్థులకుగాను 634 మంది పరీక్ష రాశారు. నలుగురు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ఎంఈవో డి. నాగేశ్వరరావు పరిశీలించారు. కేంద్రాల వద్ద ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

చీరాల టౌన్: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు చీరాలలో ప్రశాంతంగా జరుగుతున్నాయి. శనివారం నిర్వహించిన ఇంగ్లిష్ పరీక్షకు చీరాల్లో ఏర్పాటు చేసిన 10 పరీక్ష కేంద్రాల్లో 1630 మంది విద్యార్థులకుగాను 1624 మంది హాజరుకాగా ఆరుగురు గైర్హాజరయ్యారని ఎంఈవో నాగేశ్వరరావు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం


స్టేషన్ వద్ద ఇసుక ట్రాక్టర్

వేటపాలెం: అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జీ సురేష్ శనివారం తెలిపారు. పందిళ్లపల్లి నుంచి బైపాస్ రోడ్డులో ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీసు స్టేషన్‌కి తరలించామని తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


జాగ్రత్తలు వివరిస్తున్న ఎస్సై శివకుమార్

మేదరమెట్ల: వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని మేదరమెట్ల ఎస్సై శివకుమార్ వాహనదారులను సూచించారు. నో యాక్సిడెంట్ డే పురస్కరించుకొని మేదరమెట్ల పైలాన్ సమీపంలో శనివారం వాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న మందిపై పెనాల్టీలు విధించి రూ.5400 వసూలు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా వాహనాదారులకు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎస్సై వివరించారు.

శింగరకొండ దర్శిని


అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం. ఉత్తరాయణం చైత్ర మాసం విశాఖ నక్షత్రం తదియ తిథి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర శనివారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

బీజేపీ పాలనంతా అవినీతిమయం

కనిగిరి రూరల్: బీజేపీ పాలన అంతా అవినీతిమయంగా మారిందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. స్థానిక దర్శిచెంచయ్య భవన్‌లో శనివారం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌డీ మౌలాలి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ 9 ఏళ్ల బీజేపీ పాలన కార్పొరేట్ శక్తులకు సంపదను దోచి పెట్టిందని విమర్శించారు. సీపీఐ నాయకులు వై రవీంద్రబాబు, సయ్యద్ యాసీన్, రామారావు, పందిటి మోహన్, ఎస్‌కే గులాం, గాయత్రి, గుజ్జుల బాలిరెడ్డి, తిరుపాలు, మస్తాన్, మీరావలి, ఆకుల మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

802 మందికి ఈబీసీ నేస్తం

సింగరాయకొండ: మండలంలో 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈబీసీ నేస్తం పథకం కింద 802 మంది లబ్ధిదారులు ఎంపికై నట్లు ఎంపీడీఓ షేక్ జమీఉల్లా శనివారం తెలిపారు. ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.

ప్రతి ఇంటా 'మా నమ్మకం నువ్వే జగన్'


మేదరమెట్లలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో నాయకులు


అద్దంకిలో కుటుంబ సభ్యులకు కరపత్రాలు అందిస్తున్న శ్రీనివాసరెడ్డి


తూర్పుకొప్పెరపాడులో స్టిక్కర్ అంటిస్తున్న సచివాలయ కన్వీనర్ అజిల్


కొప్పరపాడులో సర్పంచ్ ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న జేసీఎస్ ఇన్‌చార్జి


స్వర్ణలో మా భవిష్యత్ జగనన్న కార్యక్రమంలో ఎంపీపీ వాసుబాబు

- ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్'
- ఇంటింటికీ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు

అద్దంకి/మేదరమెట్ల/జే.పంగులూరు/అద్దంకి రూరల్/బల్లికురవ: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు ఊరూరా పండుగ వాతావరణంలా సాగుతున్నాయి. అద్దంకి మండలంలోని శంఖవరప్పాడు గ్రామంలో బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు కొంచా శ్రీనివాసరెడ్డి శనివారం ప్రారంభించాడు. దీనిలో భాగంగా ఇంటింటికి వెళ్లి గోడలకు స్టిక్కర్లు అంటించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ప్రజల నోటి వెంట వచ్చిన మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని మొదటి సారిగా ప్రారంభించిన సీఎంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిలిచిపోతారన్నారు. ఆయన్ను మరలా రెండోసారి సీఎంను చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వలంటీర్లకు ప్రచార సామగ్రి అందజేస్తున్న ఎంపీటీసీ పద్మప్రియ

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా తూర్పు కొప్పెరపాడు గ్రామంలో ఎంపీటీసీ సభ్యురాలు సింధూర, సచివాలయ కన్వీనర్ అజిల్ ఆధ్వర్యంలో ఇంటికి తిరిగి వారి అనుమతితో స్టిక్కర్ అంటించారు. వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి వారి వద్ద నుంచే సమాచారం తెలుసుకున్నారు. కార్యక్రమంలో గృహసారథులు, నాయకులు తదితరులు ఉన్నారు.

జగనన్నే మా భవిష్యత్ రెండో రోజు కార్యక్రమానికి అద్దంకిలో విశేష స్పందన లభిస్తుంది. స్థానిక 13వ వార్డులో శనివారం పట్టణ సచివాలయాల కన్వీనర్ పూనూరి కిషోర్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకుడు స్వర్ణ వంశీకృష్ణ, వార్డు కన్వీనర్ గుంజి శ్రీనివాసరావు, కూరపాటి రామకోటేశ్వర రావు, తదితదరులు పాల్గొన్నారు. కొంగపాడు గ్రామంలో మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఇస్తర్ల వెంకటరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుడిపూడి రమాదేవి,


యద్దనపూడిలో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న నాయకులు

కన్వీనర్ గుడిపుడి బ్రహ్మయ్య, వలంటీర్లు, గృహసారథులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా కొరిశపాడు మండలంలోని పలు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని పథకాల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన వలంటీర్లకు, గృహసారథులకు ఇంటి యజమానులు జగన్ అమలు చేస్తున్న పథకాల ద్వారా తాము ఆర్థికంగా బాగుంటున్నామని తెలుపుతున్నారు. ప్రత్యేకంగా వృద్ధులు వారికి ప్రతి నెలా మొదటి రోజున ఇంటి వద్దకువచ్చి అందజేస్తున్న పింఛన్ ద్వారా తాము ఎవరిని చేయిచాపకుండా ఉంటున్నామని, రానున్న ఎన్నికల్లో కూడా జగన్‌నే గెలిపిస్తామని సంతోషం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించటం వల్లే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధితో జగనన్న పాలనకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని జేసీఎస్ బల్లికురవ మండల ఇన్‌చార్జి టి. నరేష్ అన్నారు. కొప్పరపాడు, గుంటుపల్లి గ్రామాల్లో జగనన్నతోనే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బ్రోచర్ల పంపిణీతో స్టిక్కర్లు అందించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీర్లు బండారు గురువయ్య, మాదాల శివన్నారాయణ గృహసారథులు వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా జగనన్నే..

కారంచేడు/చినగంజాం: ఇప్పుడు ప్రతి ఇంటా జగనన్న చెప్పిన మాటే వినబడుతోందని ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అన్నారు. ఆయన మండలంలోని స్వర్ణ గ్రామంలో నిర్వహించిన మా నమ్మకం, భవిష్యత్తు జగనన్న అనే కార్యక్రమంతో జగనన్న ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నవరత్నాల కార్యక్రమాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ఆయన ఇప్పటికే అందిస్తున్న అనేక రకాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజల నుంచి వస్తున్న సమాధానంతో వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో ఉత్తేజం రెట్టింపు అవుతోందన్నారు. కారంచేడు గ్రామంలో జేసీఎస్ మండల కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో దగ్గుబాటి రామకృష్ణ, యార్లగడ్డ పాపారావు నాయకులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో బండ్ల వెంకట సుబ్బారావు, ధనుంజయరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ షేక్ మస్తాన్ వలి, సయ్యద్ సలీం, పిల్లుట్ల సత్యనారాయణ, షేక్ బాజీ, షేక్ అస్మత్, షేక్ కరిష్మా, షేక్ ముబీనా, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా చినగంజాంలో పలువురు వలంటీర్‌లకు ప్రభుత్వ పథకాల ప్రచార సామగ్రిని ఎంపీటీసీ సభ్యురాలు ఎన్ పద్మప్రియ అందజేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలని, ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు ప్రత్యేకంగా అందించిన ప్రశ్నావళిని ఇంటింటికి తిరిగి సమాధానాలు రాబట్టాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నల్లమోపు సుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్‌లు పాదర్తి దానియేలు, ఆరిఫ్ సైదా, అంబేడ్కర్ నగర్‌లోని గ్రామ వలంటీర్ పైడిపోగు వినోద్, గృహసారథులు టీ కృష్ణ, సుశన్నలు పాల్గొన్నారు.

యద్దనపూడి: మండల కేంద్రం యద్దనపూడిలో వైఎస్సార్ సీపీ నాయకులు రావూరి వేణుబాబు ఆధ్వర్యంలో గ్రామంలోని 9,10 వార్డుల్లో గృహసారథి నల్లమద్ది రాజశేఖర్, అనూష ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ లబ్ధిని వివరించారు. ఇంటి యజమానుల అనుమతితో స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్లేరు రేణుక బాలకోటేశ్వరావు, సచివాలయ కన్వీనర్లు మీనుగ అంకినీడు, నల్లపునేని వీరేంద్ర, వేణు, బీ. కృష్ణ, జీ. శ్రీనివాసరావు పాల్గొన్నారు. వింజనంపాడులో సచివాలయ కన్వీనర్ టీ వెంకటేష్, నాయకులు కోడూరి నాగరాజు, గృహసారథి మేకా ఆశీర్వాదం ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల గురించి వివరించారు.


అద్దంకిలోని 13వ వార్డులో కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు


ఇంకొల్లులో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న కన్వీనర్, గృహసారథులు

తొలగిన ఇక్కట్లు.. ప్రజల చప్పట్లు


సోమవరప్పాడు గ్రామ సచివాలయం


సచివాలయం పక్కనే నిర్మించిన పబ్లిక్ టాయిలెట్

- పబ్లిక్ టాయిలెట్లతో తొలగిన కష్టాలు
- నియోజకవర్గంలో సచివాలయాల వద్ద 86 టాయిలెట్ల నిర్మాణం
- తుదిదశకు చేరిన నిర్మాణ పనులు
- స్వచ్ఛ భారత్‌లో ఒక్కో పంచాయతీకి రూ.3 లక్షల నిధులు


బల్లికురవ: సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా చేశాడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. అటు సంక్షేమ పథకాలు, ఇటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ పాలన తనదైన ముద్ర వేశాడు. ప్రభుత్వం గ్రామ సచివాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రజలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకుంది. స్వచ్ఛ భారత్‌లో ఒక్కో సచివాలయానికి రూ. 3 లక్షల నిధులతో సచివాలయానికి సమీపంలోనే మహిళలకు, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్ల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేశారు. ఒకప్పుడు గ్రామ పంచాయతీ కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రజలు టాయిలెట్‌లు లేక ఎంతో ఇబ్బందులు పడ్డారు. ప్రజల ఇబ్బందులు తెలుసుకున్న సీఎం జగన్ స్వచ్ఛ భారత్ మిషన్‌లో టాయిలెట్లు నిర్మించాలని భావించారు. అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ, సంతమాగులూరు, పంగులూరు, కొరిశపాడు, అద్దంకి మండలాలకు 86 పబ్లిక్ టాయిలెట్లు మంజూరయ్యాయి.

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఏఈల పర్యవేక్షణలో..

అద్దంకి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు ఏఈలు గిరినాయక్, శివయ్య, వసుధల పర్యవేక్షణలో పనులు నాణ్యత ప్రమాణాలతో తుదిదశకు చేరాయి. పనులు చేపట్టగానే ఎప్పటికప్పుడు ఎంబుక్ రికార్డింగ్‌తో కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వానికి నివేదించినట్లు డీఈ సాక్షికి తెలిపారు. ఐదు మండలాల్లోని ప్రధాన గ్రామాల్లో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణంతో ఇబ్బందులు తొలగించామన్నారు. వివిధ పనులపై గ్రామ సచివాలయానికి వచ్చే ప్రజలు వీటిని ఉపయోగించుకోవటంతో ప్రభుత్వ ఆశయం నెరవేరుతుంది. నాలుగైదు గ్రామాల మినహా మిగిలిన గ్రామాల్లో నిర్మాణ పనులు పూర్తయ్యాయి.


గుంటుపల్లిలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు


జాగ్రత్తగా వినియోగించుకోండి..



ప్రభుత్వం మంచి ఆశయంతో సచివాలయం, ఆర్‌బీకె, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ వివిధ పనులపై వచ్చే ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టింది. జాగ్రత్తగా నియోగించుకుంటే ఎక్కువకాలం పాడై పోకుండా ప్రజలకు ఉపయోగపడతాయి. టాయిలెట్ల పైన సింటెక్స్ ట్యాంకు ఏర్పాలు చేసి నీటి సౌకర్యం కల్పించాం.

– శ్రీనివాసులు, డీఈ

సచివాలయ వ్యవస్థ బాగుంది..



గ్రామ సచివాలయ వ్యవస్థతో పాటు రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, ఇక్కడ పబ్లిక్ టాయిలెట్ నిర్మాణం ఎంతో బాగుంది. గత ప్రభుత్వ పాలనలో ఏ పని కావాలన్నా మండల కేంద్రం వెళ్లాల్సిందే. తీరా అక్కడికి వెళ్తే, అధికారులు అందుబాటులో ఉంటారన్న గ్యారంటీ లేదు. కానీ నేడు ఆ ఇబ్బందులు తొలగాయి.

గన్నమనేని సీతారెడ్డి, కొప్పరపాడు

ఇబ్బందులు తొలగాయి..



గ్రామ సచివాలయం పక్కనే పబ్లిక్ టాయిలెట్ నిర్మించటం వల్ల ఇబ్బందులు తొలగాయి. వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వెళ్తున్నాం. ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయి. ముఖ్యంగా స్త్రీలకు, మహిళా ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండా ఉండటం సంతోషం.

కొండవర్తు చెంచులక్ష్మి, సోమవరప్పాడు

మొక్కజొన్న తోటలు అగ్నికి ఆహుతి


అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట

బల్లికురవ: ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న పంట విద్యుదాఘాతంతో ఆహుతైంది. ఈ ఘటన శనివారం సాయంత్రం మండలంలోని కొమ్మినేనివారి పాలెం, గ్రామ సమీపంలోని అద్దంకి బ్రాంచ్ కాలువద్ద జరిగింది. బాధిత రైతు బండారు అంకయ్య వివరాల మేరకు.. తాను మూడు ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేశానని గత నెలలో కురిసిన అకాల వర్షాలకు, ఈదురు గాలులకు పంటనేలవాలిందన్నారు. కొంతైనా పైరు దక్కుతుందనుకున్న పరిస్థితులు పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ నుంచి మంటలు చెలరేగి నేలవాలి ఎండిపోయిన మొక్కజొన్నకు అంటుకుని పూర్తిగా అగ్నికి ఆహుతైందని బాధిత రైతు వాపోయారు. పంట సాగుకు లక్ష పైచిలుగు పెట్టుబడులు పెట్టామని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

పేదలకు అన్నదానం

చీరాల టౌన్: పేద విద్యార్థులు విద్యాభివృద్ధితో పాటు పేదలకు అన్నీ విధాలుగా పద్మ భాస్కర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తుంటామని ఫౌండేషన్ ఫౌండర్ ఘంటా అనీల్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని 31 వార్డులో సెయింటాన్స్ స్కూల్ సమీపంలోని రోశయ్య కాలనీ వద్ద పద్మ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అరవై తమిళ కుటుంబాలకు అన్నదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నన్నపనేని ఇందిరాదేవి, వార్డు కౌన్సిలర్ ఎస్.సత్యానందం హాజరయ్యారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న అనీల్‌కుమార్, తదితరులు

బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

మార్టూరు: మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రాజుపాలెం గ్రామంలో బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొర్రపాటి కాజారావు, కుర్రా వెంకటరామయ్య, రావి అంకమ్మచౌదరి, ఇంటూరి ఆంజనేయులు, మహిళలు పాల్గొన్నారు.


పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న క్లబ్ ప్రతినిధులు

అన్ని దానాల్లో విద్యాదానం గొప్పది

చీరాల రూరల్: అన్ని దానాల్లో కన్నా విద్యాదానం గొప్పదని, మన దగ్గర ఉన్న విద్యను ఎవరూ దొంగిలించలేరని డీఎస్పీ శ్రీకాంత్, ఆర్డీవో సరోజిని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు అవ్వారు ముసలయ్య ఆధ్వర్యంలో వెసో సంస్థ సారథ్యంలో శనివారం ఎంసెట్, ఈసెట్, పాలీసెట్ ప్రవేశ పరిక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీఎస్పీ శ్రీకాంత్, ఆర్డీవో సరోజినిలు పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. మనం ఎంత చదివినా చదువుకు మించిన సంపాదన ఉండదని వారు పేర్కొన్నారు. పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం బీసీ కమిషన్ సభ్యుడు ముసలయ్య ఆదర్శప్రాయుడని చెప్పారు. ఇప్పటికే అనేక మంది విద్యార్థులు శిక్షణ పొంది మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారని కొనియాడారు. ప్రస్తుతం అందిస్తున్న శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, తహసీల్దార్ ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.


శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీకాంత్

అంధులకు సేవ చేయడంలోనే తృప్తి


రోగులను పరీక్షిస్తున్న, వైద్యాధికారి

బల్లికురవ: అంధులకు సేవలు అందించటంలో ఎంతో తృప్తి, ఆనందాన్ని ఇస్తుందని రోటర్లీ క్లబ్ ఆఫ్ మార్టూరు అధ్యక్ష, కార్యదర్శులు కె ఖాజారావు, కె. వెంకటరామయ్య అన్నారు. శనివారం మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలో ఉచిత వైద్యశిబిరంలో భాగంగా 120 మందిని పరీక్షించారు. వీరిలో అవసరమైన వారికి పెదకాకాని శంకర నేత్ర వైద్యశాల ద్వారా శస్త్ర చికిత్సలు, కళ్లజోళ్లు ఉచితంగా అందిస్తారని చెప్పారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల రామయ్య పర్యవేక్షించారు. రోటరీక్లబ్ బాధ్యులు ఇటూరి ఆంజనేయులు, కె సుబ్రమణ్యం, జే సాంబశివరావు, కోటేశ్వరరావు, ఆర్ అంకమ్మచౌదరి, తదితరులు పాల్గొన్నారు.